జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 02 | జూలై | 2025 | పేజీలు: 10

## శంషాబాద్‌లో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై
# రెవెన్యూ అధికారులు కొరడా

**ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు: శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**

2





## అధికారంలో లేకపోయినా అండగా నిలిచింది
# ఆర్టీసీ కార్మికులే

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 1 (ప్రజా జ్యోతి):** నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతా యని భావించి పార్టీకి అండగా ఉంది ఆర్టీసీ కార్మికులే అని, కాంగ్రెస్ పార్టీకి వారు అందించిన సేవలను గుర్తించి వారికి శక్తి వంచన లేకుండా తమ సేవలను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ శివ సాయిరాం కాలనీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల భవన శంకుస్థాపనకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మల్ రెడ్డి రంగారెడ్డి పెద్ద మనసుతో మునగనూరు లోని ప్రభుత్వ భూమిలో విశ్రాంత ..మిగతా 2లో

## ప్రాణం పోసేది బ్రహ్మ అయితే..
# ఆ ప్రాణాలు నిలబెట్టేది వైద్యులు

**వైద్యులను మించిన సేవ ప్రపంచంలోనే లేదు..**

**జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ప్రముఖ వైద్యులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**హాజరైన షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ**




**నందిగామ, జూలై 01(ప్రజాజ్యోతి):** దేవుడు జన్మని ఇస్తాడు.. కానీ ఆ జన్మలో ఎదుర య్యే ఏ ప్రమాదం నుంచి అయినా మనిషిని కాపాడి అతనికి పునర్జన్మను ఇచ్చేది ఒక వైద్యు లు మాత్రమేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ..మిగతా 2లో

## చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా
# వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**16వ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలన**

**18వ డివిజన్ ఎస్ఎంఆర్ అపార్ట్మెంట్ దగ్గర ఉన్న నాలా పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ఇండ్లలోని వ్యాపార సముదాల్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో ..మిగతా 2లో

## చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 16వ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో తడి చెత్త,పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం 18వ డివిజన్ ఎస్ఎంఆర్ అపార్ట్మెంట్ దగ్గర ఉన్న నాలాను పరిశీలించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ సాయిబాబా, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. ఆ ప్రాణాలు నిలబెట్టేది వైద్యులు



**మొదటి పేజీ తరువాయి...**

పట్టణంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రాణం పోయే గల శక్తి ఒక్క వైద్యుడికే ఉందని ఆయన అన్నారు. ప్రాణాలు కాపాడే క్రమంలో ఒకవేళ విఫలమైతే వైద్యుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సామాన్యులు మానుకోవాలని, ప్రతి వైద్యుడు ప్రాణం పోయడానికే ప్రయత్నిస్తాడని ఆయన పేర్కొన్నారు. షాద్ నగర్ ఏసీపీ ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైద్యుల పట్ల తన అపారమైన గౌరవం ఉందని, వారిని నిరంతరం గౌరవిస్తానని అన్నారు. పట్టణ సీఐ విజయ్ కుమార్, వైద్యులు నాగవర్ధన్ రెడ్డి, కార్తీక్, ప్రతాప్ కుమార్, దిలీప్ చంద్ర, దయానంద్, విజయలక్ష్మి, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, రమేష్, బండారి మల్లప్ప, శ్రీనివాస్ రాథోడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పవర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, అగనూరు బస్వం, కృష్ణారెడ్డి, ఇబ్రహీం, రఘునాయక్, మెహమూద్, కృష్ణ, బాలరాజ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, సీతారాం, శ్రీశైలం గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రఘు గౌడ్, శ్రీను నాయక్, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డిగూడెం అశోక్, సాయి కృష్ణ, ఖదీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారంలో లేకపోయినా అండగా నిలిచింది

# ఆర్టీసీ కార్మికులే

**మొదటి పేజీ తరువాయి...**

ఆర్టీసీ ఉద్యోగుల భవనానికి మున్సిపాలిటీ నుండి 5 లక్షల రూపాయల నిధులు వెచ్చించి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, ఈ క్రమంలో ఆ స్థలానికి సంబంధించి గతంలో 58 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్న వారు ఒక హక్కును ఆశిస్తున్న వారు వారి వద్ద ఉన్న రుజువు పత్రాలను స్థానిక తాసిల్దార్ కు అందించాలని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ విశ్రాంత భవనము ఏ ఒక్కరికో సంబంధించింది కాదని తెలంగాణ రవాణా వ్యవస్థలో వారి సేవలను అందించి పదవీ విరమణ పొందిన వారికోసం ఆర్టీసీ మంత్రిగా వారికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ విశ్రాంత భవనం నిర్మించడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ కార్మికుల కోసం అందుబాటులో ఉన్న పది లక్షల రూపాయల నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. లేని పక్షంలో మా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగన్న బ్యాంకు నుండి అతనికి తెలియకుండానే మంజూరు చేసుకునే చొరవ మాకు ఉందంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చమత్కరించారు. జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్,డిసి లు కాలువకు సంబంధించిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారు ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించి చెప్పాలని అలాగే మున్సిపల్ కమిషనర్ మధ్యవర్తిత్వం వహించి ఆయన మార్గదర్శకంలో సమస్య పరిష్కరించాలని వారం రోజుల్లో పూర్తి నివేదికను తెప్పించుకొని సమస్యను పరిష్కరిస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును



అందిస్తున్నామని, రేషన్ దుకాణాల ద్వారా నిరుపేదలందరికీ సన్నబియ్యాన్ని అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు అందరూ వచ్చి కలుస్తారని, అధికారంలో లేనప్పుడు అంతే ప్రేమను చూపించే వచ్చేవారు నిజమైన ఆప్తులని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరి ప్రభుత్వము అని పేదలను ఉద్యోగులను రైతాంగాన్ని రేకాడితే గాని డొక్కాడని కార్మికులను అన్ని కులాలను హక్కుల చేర్చుకునేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన దుర్మార్గులు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఆర్టీసీ సంస్థను అప్పుల్లో ముంచారన్నారు. ఆర్టీసీ అంటే దండగ కాదని పండగ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పేదవాడు 100 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుంటే మానవతా దృక్పథంతో వదిలిపెడతామని, ఎవరైనా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామని ఇక్కడ అడుగుపెడితే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగొని లక్ష్మీప్రసన్న గౌడ్, టీపీసీసీ కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండలం తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, సహకార బ్యాంకు సభ్యులు రాజశేఖర్, స్టేట్ చైర్మన్ రెహమాన్ సోఫీ, స్టేట్ చీఫ్ అడ్వైజర్ బీవీ కోటయ్య, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.రాజయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బుచ్చిరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుత్తా వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ లో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు కొరడా

**బహదూర్ గూడ లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు**

**కూల్చివేతలను అడ్డుకున్న నిర్మాణదారులు, అధికారులతో వాగ్వివాదం**

**జెసిబిలతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు**

**శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**

**రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్గుడ గ్రామంలోని సర్వే నెంబర్ 62, 28 లో ఉన్న ప్రభుత్వ భూములలో కొందరు రియల్ ఎస్టేట్



వ్యాపారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు రావడంతో మంగళవారం ఆర్డిఓ వెంకట్ రెడ్డి ఆదేశాలతో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణతో కలిసి బహదూర్గుడాలోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను జెసిబిల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతలను అక్రమ నిర్మాణదారులు అడ్డుకోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది, కాసేపు ఉద్రిక్తతల పరిస్థితి నెలకొన్నాయి. అనంతరం అక్రమ నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బహదూర్గుడ గ్రామంలోని 62, 68లో ప్రభుత్వ భూములు ఉన్నాయని ఈ భూములను ఎవరు ఆక్రమించినా నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవన్నారు. గతంలోనే అనేకమార్లు ప్రభుత్వ భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలియజేయడం జరిగిందన్నారు. అయినా రెవెన్యూ అధికారుల ఆదేశాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిని పూర్తిగా నేలమట్టం చేయడం జరిగిందన్నారు. మరోసారి అక్రమ నిర్మాణాల కూల్చివేత స్థానంలో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమించిన అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై కొరడా

**చిత్రపురి కాలనీలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన విల్లాల కూల్చివేత**

**కూల్చివేతలను అడ్డుకున్న నిర్మాణదారులు వాగ్వివాదం**

**పోలీసుల బందోబస్తుతో అనుమతి అక్రమ నిర్మాణాలు కూల్చివేత**

**అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవు**

**- మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**





రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి)అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఎలాంటి అనుమతి లేకుండా విల్లాల నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు రావడంతో మంగళవారం మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాలతో మణికొండ పట్టణ ప్రణాళిక అధికారి సంతోష్ సింగ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి చిత్రపురి కాలనీలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని పోలీస్ బందోబస్తుతో కూల్చివేశారు. కూల్చివేతను అక్రమ నిర్మాణదారులు అడ్డుకోవడంతో కాసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పమన్నారు. మణికొండ మున్సిపాలిటీలో అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాల జాబితాను సిద్ధం చేస్తున్నామని, విడతల వారీగా అనుమతి లేని నిర్మాణాలన్నింటినీ కూల్చివేస్తామన్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దని, నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలో ఎక్కడైనా అనుమతి లేకుండా సెల్లార్లు తవ్వకాలు జరిపిన, అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేరుగా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాల కూల్చివేతలు నిరంతరం కొనసాగుతాయి అన్నారు.

# కన్నుల పండుగ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం

**రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జంపన్న ప్రతాప్.**



తిరుమలగిరి జూలై 1(ప్రజాజ్యోతి) ఆషాడ మాసంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు తీరుస్తుందని, ఆ తల్లి కరుణా కటాక్షలతో భక్తులను చల్లంగా చూస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.3వ వార్డు అంబేద్కర్ నగర్ లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించారు .బల్కం పేటలోని ప్రసిద్ధి చెందిన రేణుక ఎల్లమ్మ కళ్యాణంతో పాటు నగరంలోని అన్ని ఎల్లమ్మ ఆలయాల్లో అమ్మవారి కళ్యాణం నిర్వహించడం అనవాయితీ అని అన్నారు.ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో జరిగే రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ తల్లి ఆశీస్సులు పొందాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దాల్ రాజు,ఇల్లందుల శంకర్, సన్ని,సంతోష్,చంటి,సాబర్,వీరేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్‌పల్లిలోని గాంధీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి గాంధీనగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళ వారం అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అమ్మవారికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పట్టు వస్త్రాలు సమర్పించి అనంతరం అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి పూజలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు మంచిగ పడి, పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగే విధంగా దీవించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా లలితాదేవి



వికారాబాద్ ప్రతినిధి, జూలై 01(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కె. లలితా దేవి మంగళవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి విరమణ పొందడం వల్ల రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ హనుమకొండ జిల్లాలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (డిటిటి)గా పనిచేస్తున్న డాక్టర్ లలితాదేవి ని వికారాబాద్ జిల్లా నూతన డీఎంహెచ్ఓ గా నియమించడం జరిగినది. విధులలో చేరిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని, అడిషనల్ కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ లను కలవడం జరిగినది.

# ఎమ్మెల్యే చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు



బషీరాబాద్ జూలై 01ప్రజాజ్యోతి బషీరాబాద్ మండల మర్పల్లి గ్రామంపంచాయతీలో ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి చొరవతో గ్రామంలో నీటి సమస్య ఉండడంతో బోరు మంజూరు చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ వాల్మీకి, పంచాయతీ కార్యదర్శి,మాజీ ఎంపిటిసి రాజు, మాజీ ఉప సర్పంచ్ భీమ్ రెడ్డి, బీమప్ప,రమేష్, కొబ్బరికాయ కొట్టి బోర్వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి మంచినీటి సమస్యను తీర్చడానికి కృషిచేసిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..



దౌల్తాబాద్ జులై 01,(ప్రజాజ్యోతి): అనుమానాస్పద స్థితిలో దౌల్తాబాద్ మండలంలోని గోక పసుల బాద్ లో వ్యక్తి మృతి. వివరాలోకి వెళ్తే ఎస్ఐ రవి గౌడ్ తెలిపిన ప్రకారం... గోక పసుల బాద్ గ్రామానికి చెందిన కోనేటి దామోదర్ రెడ్డి 42(వయసు)తేదీ 30 జూన్ 2025 నాడు ఉదయం మద్యం సేవించి రాత్రి అన్నం తిని తన స్నేహితుడు అయిన జాకీర్ అలీ ఇంట్లో పడుకున్నాడు. అయితే మరుసటి రోజు మంగళవారం ఉదయం 6 గంటలకు అనుమానస్పద స్థితిలో మృతిచెందాడు అని భార్య కొనింటి ప్రభావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని దౌల్తాబాద్ ఎస్సై రవి గౌడ్ అన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందాం



బషీరాబాద్ జూలై 1 ప్రజా జ్యోతి జూలై 7వ తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించుకుందామని నవాంగ్ది ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు బసప్ప అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగకు 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. వారి ఫలితం వాళ్లనే ఏబిసి మూడు గ్రూపులుగా వర్గీకరణ జరిగిందిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

**అంగన్వాడీల సమస్యలపై నిరంతర పోరాటం**

**రూ 26 వేల వేతనం పెంచాలి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్**

తాండూర్ జూలై1 ప్రజా జ్యోతి:- కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాండూర్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఏసిడిపిఓ శ్రీలక్ష్మికి సమ్మె నోటీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటిని అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనిపరిస్థితినంతటిపైన సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రాజెక్టు కార్యదర్శి బేబీ జయంతి, లీలావతి,విజయలక్ష్మి, మార్తమ్మ, భారతి, శ్యామల, ఉమాదేవి, సంధ్యారాణి, సరస్వతి, ఆర్తి, విజయలక్ష్మి, పారిజాత, సుజాత, వరలక్ష్మి, వెంకటమ్మ, ఇందిరా, పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులపై పుస్తకాల భారం

**-గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు**

**-తాండూర్ లో నారాయణ విద్యా సంస్థల నిర్వాహకం**



తాండూర్ జూలై 1ప్రజా జ్యోతి :- తాండూర్ పట్టణం లో కొనసాగుతున్న నారాయణ పాఠశాల యాజమాన్యం విద్యార్థులపై పుస్తకాల భారం మోపుతుంది. విద్యార్థుల ద్వారా డబ్బులు వసూల్ చేసేందుకు పుస్తకాల వ్యాపారం చేస్తుంది. పాఠశాల వెనకాల ఓ గదిని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి విరుద్ధంగా అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలుసుకున్న విద్యార్థి సంఘాలు స్థానిక మండల విద్యాధి కారికి సమాచారం ఇచ్చిన స్పందించలేదని సమాచారం. విద్యార్థులపై ఫీజ్ లతో పాటు పుస్తకాలు భారం తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025 లో

# బంగారు పతకం

**గెలుచుకున్న గ్లెండేల్ అకాడమీ విద్యార్థులు**




శేరిలింగంపల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ సన్‌సిటీలోని గ్లెండేల్ అకాడమీకి చెందిన ఇద్దరు యువ అథ్లెట్లు జూన్ 26, 2025 న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో బంగారు పతకాలు సాధించారు. ధైర్యసాహసాలు, క్రమశిక్షణ మరియు అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న బలమైన పోటీదారులపై విజయం సాధించారు.

7వ తరగతి విద్యార్థి రుమైసా ఖలీద్ అండర్-14 విభాగంలో పోటీ పడగా, 5వ తరగతి విద్యార్థి మహ్మద్ జయాన్ ఖలీద్ అండర్-12 విభాగంలో తన ప్రతిభను ప్రదర్శించాడు. ఇద్దరు విద్యార్థులు తమ తమ ఈవెంట్లలో అత్యున్నత గౌరవాలను పొందేందుకు అద్భుతమైన దృష్టి, చురుకుదనం మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు, ఇది పాఠశాలకు మాత్రమే కాకుండా హైదరాబాద్ నగరానికి కూడా కీర్తిని తెచ్చిపెట్టింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి 350 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారి విజయం గురించి మాట్లాడుతూ... సన్‌సిటీ-హైదరాబాద్‌లోని గ్లెండేల్ అకాడమీ సీనియర్ ప్రిన్సిపాల్ మధు ఖన్నా మాట్లాడుతూ...రుమైసా జయాన్‌ల అత్యుత్తమ విజయానికి మేము చాలా గర్వపడుతున్నాము. వారి అచంచలమైన అంకితభావం, క్రమశిక్షణ మరియు పోరాట స్ఫూర్తి గ్లెండేల్‌లో మేము సమర్థించే విలువలను ప్రతిబింబిస్తాయి. ఈ విజయం కేవలం పతకం కంటే ఎక్కువ,అభిరుచి లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు యువ మనస్సులు ఏమి సాధించగలవో దానికి నిదర్శనం. గ్లెండేల్‌లో,

మేము విద్యార్థులను మాత్రమే కాకుండా, భవిష్యత్ నాయకులు ఛాంపియన్‌లను తరగతి గదులలో, మైదానంలో మరియు అంతకు మించి పెంచడంలో నమ్ముతాము. తన విజయం గురించి రుమైసా ఖలీద్ వ్యాఖ్యాని స్తూ,జాతీయ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం గెలవడం ఒక కల నిజమైనట్లు అనిపిస్తుంది. నేను ప్రతిరోజూ కష్టపడి శిక్షణ పొందాను మరియు మీరు దృష్టి కేంద్రీకరించి మీపై నమ్మకం ఉంచితే ఏదీ అసాధ్యం కాదని ఈ విజయం నాకు చూపించింది. ఎల్లప్పుడూ నాకు మద్దతు ఇచ్చినందుకు నా కోచ్‌లు, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి

**:కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి): తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జ్యోష్న, మదర్ సేవ సమితి(ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం,ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మొక్కలను నాటండి.. ప్రాణవాయువును పొందండి!

**స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వర్ రావు**



శామీర్ పేట్, జూలై 01,(ప్రజాజ్యోతి) మనిషికి చెట్టు ప్రాణాధారమని, అవి లేకుంటే సమస్త జీవరాశి మనుగడ ప్రమాదంగా మారుతుందని మూడుచింతల పల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరరావు అన్నారు. మున్సిపల్ 100రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీలోని పోతారం వార్డు కార్యాలయం నందు మొక్కలను నాటారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, నాగిశెట్టిపల్లి లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు, వృక్షాల వల్ల ఆక్సిజన్, పండ్లు, ఆయుర్వేద ఔషధాలు, ఆహార పదార్థాలు అందిస్తాయని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి వ్యక్తి విరివిరిగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. యోగం, ఆయుర్వేదం మన సంస్కృతిలో ఒక భాగం అని.. ప్రతి మొక్క ఒక ఔషధ గుణం కలిగి ఉంటుందని, వాటి ప్రాధాన్యత తెలిసినప్పుడు హాస్పిటల్ ఖర్చులు తగ్గించు కోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మణికొండలో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాక జన్మదిన వేడుకలు

**సీతారాం దూళిపాక జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 768 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**

**సీతారాం దూళిపాక మరెన్నో పదవులు చేపట్టాలి-**

**బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి)** మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక మరెన్నో పదవులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక జన్మదిన వేడుకలు మంగళవారం మణికొండలోని ధరణి ప్లాటినం భవనంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి హాజరై జన్మదినశు భాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం విఆర్ 4 సహా యోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాదాపు 768 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. రాజకీయ రంగంలో కూడా మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విఆర్ 4 సహా యోగ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ అందే లక్ష్మణరావు, సంస్థ సభ్యురాలు ఉమాదేవి, దిలీప్ కక్కడ్, రాజశేఖర్, బొడ్డు శ్రీధర్, సుమ నలిని, బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ పదాధికారులు, సీనియర్ నాయకులు, యువ నేతలు, మహిళా నాయకురాళ్ళు, స్టూడెంట్స్ విభాగం కార్యకర్తలు, అభిమానులు,

పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివియం నాయక్ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి కాజా మోహినిద్దీన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి



**శామీర్ పేట్, జూలై 01,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు సంజీవని వంటిదని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం అలియాబాద్ మున్సిపాలిటీలోని యాడారం గ్రామానికి చెందిన తురాయి వీరాస్వామి గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 45,000 నలభై అయిదు వేల విలువైన చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభాగ్యులకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కష్టాల్లో ఉన్న వారి కోసం వెంటనే స్పందిస్తూ ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీఆరెస్ యూత్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, హనుమాన్ దాస్, తురాయి వెంకటేష్, యూసుఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ భాదితునికి లయన్స్ క్లబ్ చేయూత

**కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి,జూలై01(ప్రజాజ్యోతి):** మియాపూర్ కు చెందిన అక్షయ్ తేజ్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న విషయము తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ రూ 50 వేల రూపాయల నగదు సహాయం అందచేసింది.మంగళవారం చందా నగర్ హుడా ఈ మేరకు మంగళవారం చందా నగర్ హుడా కాలనీ నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ భాదిత కుటుంబానికి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్, క్లబ్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా నగదును అంద చేశారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందచేయడంలో మా లయన్స్ క్లబ్ హెూప్ సభ్యులు ముందు ఉంటారని కొండ విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు రమణ,మధుసూదన్ రెడ్డి, గాలి కృష్ణ, మారం వెంకట్,రెడ్డి ప్రవీణ్ రెడ్డి కాశీనాథ్,నాగరాజు, శాంతి భూషణ్ రెడ్డి,ప్రసాద్, విజయ్ భాస్కర్ గుర్రం,రాజశేఖర్,విష్ణుమూర్తి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల హిల్స్ లో పార్కు అభివృద్ధికి కృషి

**మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**

**మణికొండ మున్సిపాలిటీ తిరుమల హిల్స్ లో పార్కు స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**



**రాజేంద్రనగర్, జూలై 01 (ప్రజా జ్యోతి)** తిరుమల హిల్స్ లో పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ లో పార్క్ అభివృద్ధి చేయాలని కాలనీవాసుల కోరిక మేరకు మంగళవారం తిరుమలలో హిల్స్ లోని పార్కు స్థలాన్ని సందర్శించి కాలనీవాసులతో చర్చించిన మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్.

అనంతరం తిరుమల హిల్స్ కాలనీవాసులతో కలిసి ఇటీవల అభివృద్ధి చేసిన అల్కాపూర్ లో గల పార్కును సందర్శించి అక్కడ జరిగిన అభివృద్ధిని చూసి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇతను పార్కులు అభివృద్ధి చేసినట్లు సమానంగా ఒక ప్రణాళికతో తిరుమల హిల్స్ లోని పార్కును కూడా అభివృద్ధి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా మణికొండ మున్సిపాలిటీలో ఉన్న పార్కులను ఇంటిని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకా మణికొండ మున్సిపాలిటీలో మిగిలి ఉన్న పార్కులను కూడా అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, కాలనీ సభ్యులు డాక్టర్ అవినాష్, భరత్, శ్రీనివాస్, కాంతారావు, అనురాధ, సుభాష్, నారాయణ, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.




# అధ్వానంగా మారిన రహదారులు పట్టించుకోని పాలకులు అధికారులు



**శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో హైటెక్ సిటీ మెయిన్ రోడ్డు నుంచి చంద్ర నాయక్ తండా మీదగా పర్వతనగర్ పోయే రోడ్డు గుంతల మాయంతో అద్వాన్నంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు అన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వాహనముల నుండి కింద పడి కాళ్లు, చేతులు విరిగి పోయిన సంఘటనలు ఉన్నాయి.మెయిన్ రోడ్డు కావటంతో ఉదయం ఆఫీస్ పోయేవారితో, సాయంత్రం ఆఫీసు ముగించుకుని వచ్చేవారితో లోకల్ పబ్లిక్ తో కిలోమీటర్ దూరం ట్రాఫిక్ జామ్ అవ్వటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కొత్త రోడ్డు లేక మరమత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడావలసిందిగా బీ ఆర్ ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు భిక్షపతి ముదిరాజ్ తండా వాసులు కోరుకుంటున్నారు%ొ%.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని చంద్ర నాయక్ తండావాసులు కోరుచున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన పలువురు నాయకులు



**శామీర్ పేట్, జూలై 01, (ప్రజాజ్యోతి)** రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు ను బిజెపి మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శామీర్ పేట మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు రాంచందర్ రావు ను కలిసి పుష్పగుచ్ఛమంద చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశం పవన్ గౌడ్, శివ, వర ప్రసాదరెడ్డి, కార్తీక్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీలో కొత్త ఇంటి వంటల భోజనశాల సదరన్ స్పైస్






**శేరిలింగంపల్లి, జులై 01(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హైదరాబాద్ హైటెక్ సిటీలో 'సదరన్ స్పైస్ ఫ్లేవర్స్ ఆఫ్ సౌత్' అనే కొత్త భోజనశాల సోమవారం ప్రారంభమైంది. ట్రైడెంట్ హోటల్ ఎదురుగా, వెద్ హెలిక్స్ భవనంలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి పి ఎస్ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ...ఇంటి వంటల రుచి ఐటీ ఉద్యోగులకు దగ్గరలో దొరక్కపోవడం సమస్యగా ఉంది, దీని వల్ల వారికే కాదు స్థానికులకూ ఉపయోగం అని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..ఇంటికి వెళ్లే మనుషులే తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటి రుచులు గుర్తు చేయడం అభినందనీయం అని అన్నారు. ఆయన ముఖ్య అతిథులు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. రోజూ లంచ్, డిన్నర్‌కు శుభ్రంగా, ఇంటివంటల తరహాలో భోజనం అందిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి

### చందానగర్ స్మిత దంత వైద్యులు వైద్యులు శ్రీధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బి.జె.రావు డాక్టర్ రవి ఆంద్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ...మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బి. సి.రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైననినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది.ఈ సంవత్సరం నినాదం ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి'ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు మరియు సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం గౌరవించడం. డాక్టర్ బి.సి.రాయ్ లండన్ లో రెండున్నర సంవత్సరాలలోనే ఎంఆర్ సిపి, ఎఫ్ ఆర్ సి ఎస్ పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన వైద్యుడు.భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాడు.ఆయన మెడికల్ కళాశాల ఆచార్యునిగా,శాసనసభ్యునిగా, కలకత్తా నగర మేయరుగా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా14 సంవత్సరములు పనిచేస్తూ కూడా వైద్యసేవలు అందించారు. వారి పదవీకాలంలో దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, హాబ్రా నగరాలకు ఆయనే పునాది వేశాడు. ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లకు అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే మెడికల్ జర్నల్స్ కు సంపాదకునిగా కూడా పనిచేశారు. కలకత్తా నగరంలో మరియు వెస్ట్ బెంగాల్ లోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు, వైద్య కళాశాలల ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించారు. ముఖ్యంగా కలకత్తా నగరంలో పిల్లలకు, మహిళలకు, క్యాన్సర్ పేషంట్లకు ప్రత్యేక హాస్పిటళ్ళను ఏర్పాటు చేయించారు. నర్సింగ్ శిక్షణ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేయించారు. ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్ని అందచేయడంతో పాటు వారి పేరు మీద జాతీయస్థాయిలో అనేక రంగాలలో లబ్ధప్రతిష్టులైన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతూ ఉంది అని తెలిపారు. వైద్యులను మన దేశంలో బివైద్యో నారాయణో హరిః అని అంటాము అని తెలిపారు.ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒక వ్యాపార రంగంగా మారింది. కావున ప్రభుత్వం వారు జనరల్ ఫిజీషియన్ల సంఖ్యను పెంచే ఏర్పాటు చేయాలి.అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు మరిన్ని పరిశోధనలు చేసి వైద్య ఖర్చులు తగ్గించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలి"లి అని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బి.సి. రాయ్ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్,

డెంటల్ వైద్యులు శ్రీధర్ ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సి హెచ్. వెంకటేశ్వరరావు, జి.వి.రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, ఎల్. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని బీబీఆర్ హాస్పిటల్ చైర్మన్ తనయుడు డా. విపిన్ కు సత్కారం

### మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య



**బాలానగర్, జులై 01 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని బీబీఆర్ హాస్పిటల్ చైర్మన్ బి. కేశవ రావు తనయుడు డా. విపిన్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర ఆచార్య మాట్లాడుతూ భారతదేశ ప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడని, ఆయన భారతరత్న"ను కూడా అందుకున్నారు. ఆయన ప్రజలకు తన జీవితాన్ని అర్పించారు. అనేక మంది వ్యక్తులకు చికిత్స చేశారు. లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారు. ఆయన మరణానంతరం డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జూలై 01 జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, ఆయన మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యుడు కూడా సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు,

సాహిత్య రంగాలలో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి అతని జ్ఞాపకార్థం బీ.సీ. రాయ్ జాతీయ అవార్డును స్థాపించారు. ఆరోగ్య రంగానికి ఆయన చేసిన కృషికి ఆనాటి నుండి ప్రతి ఏటా నివాళులు అర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎన్. లచ్చా గౌడ్, జె.శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎస్ కుమార్, టి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మైదానంలో బురదమయం

## చిన్నపాటి వర్షానికి చిత్తడి



మొయినాబాద్ జూలై 1( ప్రజా జ్యోతి ) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ తీరుపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో అపరిశుభ్రత, అక్రమ నిర్మాణాలపై మున్సిపల్, విద్యాశాఖ, జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో అక్రమ నిర్మాణాలు, అపరిశుభ్రతపై ఆందోళన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మైదానంలో బురదమయంగా, అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు, విద్యాధికారులు, జిల్లా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

అంతేకాకుండా, పాఠశాల భవనంపై అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, కింద పిల్లలు ఆడుతుండగా, చదువుతుండగా ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పొరపాటున నిర్మాణంలో ఏదైనా లోపం జరిగితే పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, మండల విద్యాధికారి ఎంఈఓ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఇది ముడుపుల మాయమా లేక నిర్లక్ష్య ధోరణా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**పుస్తకాల విక్రయాలపై బెదిరింపులు**

శ్రీ చైతన్య స్కూల్లో పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఇతర చోట్ల కొనుగోలు చేస్తే తమకు సంబంధం లేదంటూ తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాలపై జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

చిలుకూరు/మొయినాబాద్లో అక్రమ నిర్మాణాల పర్వం: మాజీ పంచాయతీ కార్యదర్శిపై తీవ్ర ఆరోపణలు మొయినాబాద్ మున్సిపాలిటీలోని చిలుకూరులో అక్రమ నిర్మాణాల పర్వం కొనసాగుతోందని, దీని వెనుక మాజీ పంచాయతీ కార్యదర్శి, ప్రస్తుత వార్డు ఆఫీసర్ వెంకటేష్ ఉన్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.వెంకటేష్ చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసినప్పుడు కూడా అనేక అక్రమాలకు పాల్పడ్డారని, నిబంధనలకు విరుద్ధంగా గృహ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసి, ఇష్టానుసారం ఇంటి నంబర్లు కేటాయించారని ఆరోపణలున్నాయి. ఆయన అధికార దుర్వినియోగం వల్ల గ్రామ పంచాయతీ తీవ్రంగా నష్టపోయిందని ప్రజలు చెబుతున్నారు.

**వార్డు ఆఫీసర్గా బదిలీ అయినా తీరు మారలేదన్న ఆరోపణలు**

చిలుకూరు గ్రామ పంచాయతీ మొయినాబాద్ మున్సిపాలిటీగా మారిన తర్వాత వెంకటేష్ అదే గ్రామంలో వార్డు ఆఫీసర్గా బదిలీ అయ్యారు. అయితే, ఆయన పద్ధతులు మారలేదని, మున్సిపల్ కమిషనర్ను కూడా తన దారికి తెచ్చుకుని అక్రమ నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "అన్నీ నేను చూసుకుంటాను" అంటూ అక్రమ నిర్మాణాలు చేపట్టేవారికి అనుమతులు ఇస్తున్నారని, దీనివల్ల మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోందని, ప్రణాళికాబద్ధం కాని నిర్మాణాలు పెరిగిపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంకటేష్ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై వెంకటేష్ కానీ, మున్సిపల్ అధికారులు కానీ ఇప్పటివరకు స్పందించలేదు.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు స్పందించి, తక్షణమే చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

# బాలానగర్ ఫ్లైఓవర్పై పోలీసులను ఢీకొట్టిన డీసీఎం

## తీవ్రంగా గాయపడిన ఎస్ఐ. వెంకటేష్





బాలానగర్, జులై 01 (ప్రజా జ్యోతి) : బాలానగర్ ఫ్లైఓవర్ పై ఓ గుర్తు తెలియని పాదచారుడని కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సమాచార అందుకున్న ప్రమాద ఘటనను పంచనామా చేస్తున్న ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ (శిక్షణలో ఉన్న ఎస్ఐ) ఎస్.వెంకటేశంను డీసీఎం ఢీ కొట్టింది. సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ ఫ్లైఓవర్ పై ఓ గుర్తు తెలియని పాదచారుడని కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందారు. ప్రమాద ఘటనను పంచనామా చేస్తున్న ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ (శిక్షణలో ఉన్న ఎస్ఐ) ఎస్.వెంకటేశంను డీసీఎం ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ఎస్ఐ రెండు కాళ్లు విరిగిపోయాయి. అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని మాదాపూర్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. బాలానగర్ పోలీసులు, స్థానికులు కలిపిన వివరాల ప్రకారంమంగళవారం తెల్లవారుజామున 3 .10 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి బాలానగర్ ఫ్లైఓవర్ నుంచి కూకట్పల్లి వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. బోయిన్పల్లి వైపు నుంచి వచ్చిన కారు (%టూ08ఖఞ% 1029) పాదాచారుడిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని ప్రయాణికులు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. ప్రొబేషనరీ ఎస్ఐని ఢీకొట్టిన డీసీఎం బాలానగర్ ఫ్లైఓవర్ పై జరిగిన ప్రమాదం సంఘటనను పంచనామా చేసేందుకు ప్రొబేషనరీ ఎస్ఐ ఎస్ వెంకటేశం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రొబేషనరీ ఎస్ఐ వెంకటేశంను బోయిన్పల్లి వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన డీసీఎం (%టూ 12ఖఴ%3937) అతని ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి రెండు కాళ్లు విరిగిపోయాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని మాదాపూర్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ప్రొఫెషనల్ ఎస్సై వెంకటేష్ ను బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ నరసింహారాజులు పరామర్శించారు. ప్రొఫెషనరీ ముగిసింది.. పోస్టింగ్ వచ్చే సమయానికి ప్రమాదం బాలానగర్ పోలీస్ స్టేషన్లో ప్రొబేషనరీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ వెంకటేశంకు జూన్ 30తో ఆరు నెలల ప్రొబేషనరీ కాలపరిమతి ముగిసింది. జులై నెలలో పోస్టింగ్ రానున్న నేపథ్యంలో ఈ ప్రమాదం సంభవించింది. అతడి పై ఎన్నో ఆశలు పెట్టుకుని వెంకటేశం కుటుంబ సభ్యులకు నిరాశ వచ్చి పడింది. ఇదిలా ఉండగా చికిత్సలో ఉన్న వెంకటేశంకు పోలీస్ ఉన్నతాధికారులు పోస్టింగ్ ఇస్తారా, లేక వెయిటింగ్ లో పెడతారా అని వేచి చూడాల్సిందే.

## 20 క్వింటాలు రేషన్ బియ్యం స్వాధీనం.

తిరుమలగిరి జూన్ 1 (ప్రజాజ్యోతి) బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20క్వింటాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ శంకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం యూసఫ్ గూడ కు చెందిన యూసఫ్,చాంద్ అనే వ్యక్తులు పలు ప్రాంతాలలో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అమ్ముతుంటారని,మంగళవారం తెల్లవారుజామున టాటా ఏస్ వాహనంలో యూసుఫ్ అక్రమ రేషన్ బియ్యం బోరబండ నుండి సికింద్రాబాద్ కు సరఫరా చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు బోయినపల్లి చౌరస్తాలో తనిఖీలు చేస్తుండగా నిందితుడు పట్టుబడినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఈ మేరకు నిందితుడు వద్ద నుండి 20క్వింటాల రేషన్ బియ్యం,వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బసవతారక నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి: సిపిఐ నాయకులు



శేరిలింగంపల్లి,జూలై 01 (ప్రజాజ్యోతి): గత 30 సంవత్సరాల నుంచి నివాసముంటున్న బసవతారక నగర్ కాలనీవాసులు కరెంటు వాటర్ అన్ని ఉన్నప్పటికీ కొంత ప్రైవేటు వ్యక్తులు భూముల రేట్లు పెరగడంతో 2022 సంవత్సరంలో గుడిసెలను తీయడం కోసం ప్రయత్నం చేసినారు అప్పట్లో హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ ను తీసుకు రావడం జరిగింది తిరిగి నిర్మించుకున్నారు. అంతేకాదు ఉమెన్ రైట్స్ కోర్టు నుంచి స్టే ఆర్డర్స్ వచ్చింది గుడిసెలు యథా స్థానంలో ఉండాలని

కాంగ్రెస్ పార్టీ అప్పట్లో ఉన్న పీసీసీ అధ్యక్షులు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి పరామర్శించి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పట్టాలు ఇస్తా అని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ. పట్టాలు ఇవ్వలేదు.ఈమధ్య కొంతమంది భూ కబ్జా దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారతో కుమ్మక్కై. అక్కడ నివాసం ఉన్న గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ మూడు లక్షల రెండు లక్షలు ఇస్తాం కాలి చేసి వెళ్లాలి లేదంటే మీ సంగతి చూస్తామని బెదిరిస్తున్నారు.భయ ప్రాంతాలకు గురి చేస్తున్న కాలనీవాసులను సిపిఐ శేర్లింగంపల్లి నాయకులు సిపిఐ రామకృష్ణ కె చందు యాదవ్ పరామర్శించి

మీ స్థలాలను మీకు దక్కేవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటాదని హామీ ఇచ్చి ప్రజా పోరాట ఆందోళనకు పిలుపును ఇవ్వడం జరిగింది. ఆగిరప్ప, జంగయ్య, జి శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిన సునీత

## మూసాపేట్ సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత ఆస్తి మ్యూటేషన్ కు లంచం డిమాండ్

## రూ.30, 000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత మంగళవారం లంచం తీసుకుంటూ ఓ ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) చేతికి చిక్కిన ఘటన కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట సర్కిల్ లో చోటు చేసుకుంది. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తన ఆస్తి మ్యుటేషన్ నిమిత్తం మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ సునీతను సంప్రదించాడు. ఆమె ఆస్తి మ్యుటేషన్ పత్రాలు ఇచ్చేందుకు బాధితుడి నుండి రూ.80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా అతను ఆమెను బ్రతిమిలాడటంతో రూ.30 వేల రూపాయలకు తగ్గేది లేదంటూ తెగేసి చెప్పింది. ఆమె వేధింపులు తట్టుకోలేక బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించగా ఈ మంగళవారం మధ్యాహ్నం సునీతకు బాధితుడు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారు. ఆమె నుండి రూ.30 వేల రూపాయలు, బాధితుడి ఫైల్ స్వాధీనం చేసుకుని ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ శ్రీధర్ తెలిపారు.

# ఉత్కంఠ పోరుతో ముగిసిన హైదరాబాద్ సూపర్ లీగ్ 2025



**బంజారాహిల్స్,జులై1(ప్రజాజ్యోతి) :** శ్రీనిధి డెక్కన్ ఎఫ్సి సమర్పణలో, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ సూపర్ లీగ్ 2025 ఉత్కంఠ పోరుతో ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎస్5 ఫైనల్‌లో ఎఫ్ కె స్టార్స్ ఎఫ్ సి ఐ ఈ ఏ ,ఎఫ్ సి పై 3-0 తేడాతో అద్భుతమైన విజయంతో ఆధిపత్యం చలాయించిందన్నారు. హైదరాబాద్ సూపర్ లీగ్ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ సిఇఓ మొహమ్మద్ ఫైజ్ ఖాన్ దార్శనికతతో ఈ టోర్నమెంట్ జరిగింది, . అట్టడుగు స్థాయి ఔత్సాహిక ఫుట్‌బాల్ క్రీడాకారులకు అవకాశాలను సృష్టించడంలో అకాడమీ అద్భుతమైన శక్తిగా మారింది. అంతేకాకుండా ఇండియా ఖేలో ఫుట్‌బాల్, శ్రీనిధి డెక్కన్ ఎఫ్ సి వంటి అగ్ర సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. హైదరాబాద్ సూపర్ లీగ్ 2025 అద్భుతంగా రాణిస్తున్న ఫుట్‌బాల్ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా ఇంతింతై నగరంలో పెరుగుతున్న ఫుట్‌బాల్ సంస్కృతిని బలోపేతం చేస్తూ, భారతదేశంలో యువత క్రీడలకు సరి కొత్త ప్రమాణాలను నెలకొల్పిందన్నారు.

## కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్

# సేవలు మరువలేనివి

**-దాసరి కిష్టన్న యాదవ్ పేదల పక్షపాతి**

**-కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ ఆశయాలను సాధించాలి**

**-బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**

**-కార్మిక కర్షక ప్రజా పక్షపాతి కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్**

**-కిష్టన్న యాదవ్ సేవలను కొనియాడిన బీసీ సంఘాల నాయకులు**



**హైదరాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి) :** కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ తన జీవితాన్ని పేదల కోసం అంకితం చేసిన గొప్ప నాయకుడని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, పలువురు బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ చౌరస్తా టిఎన్జిఓ భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కమ్యూనిస్టు నాయకుడు, ఉమ్మడి పాలమూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ 19వ వర్ధంతి వేడుకలుఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు అజయ్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ దాసరి కృష్ణ యాదవ్ 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో పనిచేసి వివిధ హోదాలలో ఉమ్మడి పాలమూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పేద వర్గాల కోసం భూ పోరాటాలలో, పేదల ఇండ్ల స్థలాల కోసం, గ్రామాలలో తాగునీటి కోసం, అటవీ సంపదను పేదలకు అందించరన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పార్టీ పిలుపుమేరకు పాల్గొన్నారు. కామ్రేడ్ డి.కిష్టన్న యాదవ్ నిజమైన పేదల నాయకునిగా తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేసిన మహా వ్యక్తి కామ్రేడ్ దాసరి కిష్టన్న అని కొనియాడారు. అదేవిధంగా వర్ధంతి సభకు విచ్చేసిన నాయకులందరూ ముక్త కంఠంతో కామ్రేడ్ కిష్టన్న ఆశలను కొనసాగిస్తామని తెలిపారు. కళాకారుల ఆటపాటలు అలరించాయి. సిపిఐ పాలమూరు జిల్లా కార్యదర్శి బాలకిషన్ , సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి, సిపిఎం రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, బీఎంపీ పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్, అన్నె నారాయణ, పాండురంగం యాదవ్, అడ్వకేట్ పరమేష్ గౌడ్, బీటీసీయు రాష్ట్ర అధ్యక్షులు బీసీ కృష్ణులు, విశ్రాంత డీఈవో విజయ కుమార్, కుటుంబ సభ్యులు అడ్వకేట్ డి.నరసింహ యాదవ్, డాంగే యాదవ్, భూపేష్ యాదవ్ బీసీ జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, ఐఎన్టీయుసీ రాములు యాదవ్, మేకల రామకృష్ణ యాదవ్, ఆర్టీసీ నర్సింలు, భీమయ్య యాదవ్, గోపాల్ యాదవ్, మల్లికార్జున యాదవ్, వామ పక్ష పార్టీల జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 72 గంటల బందు పోస్టర్ ఆవిష్కరణ**



**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జూలై 2,3,4 వ తేదీలలో జరగబోయే 72 గంటల బంద్ లో భాగంగా వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చదువుకున్న విద్యార్థులు పైతరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. మొత్తం పీజు కట్టించుకుని ఇస్తున్నారన్నారని ఈ కారణంగా ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేలా పాలన కొనసాగిస్తుందని, నిరుపేదలకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే పునస్కరించుకొని వైద్యులను సత్కరించిన ఫెర్నాండెజ్ హాస్పిటల్



**ఖైరతాబాద్,జులై1(ప్రజాజ్యోతి) :** డాక్టర్స్ డే సందర్భంగా, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ వైద్యులను సన్మానించారు. నిత్యం ప్రాణాలను ప్రపంచంలోకి తెస్తూ, కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్న వైద్యులు ప్రతిరోజు నిశ్శబ్దంగా చేసే పోరాటాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎవిటా మాట్లాడుతూ మనలో చాలా మందికి, వైద్యులు గొప్పవారు, అద్భుతాలు చేసేవారు, ఆరోగ్యాన్ని ప్రసాదించేవారు. కొందరికి మాత్రం వారు నిందలకు గురయ్యేవాళ్ళు (తప్పులకు బాధ్యులుగా చూసే వారు), రక్షకులు లేదా తెలియనివారు. అవును, వైద్యులు మనసులను నయం చేస్తారు. దేహాలను బాగుచేస్తారు. ఈ లోకంలోకి కొత్త ప్రాణాలను తీసుకువస్తారు. కానీ ఆ మాస్కులు, తెల్లటి దుస్తుల వెనుక, భయాలు, ఓటములు, విజయాలను సమానంగాభావించే ఓ మనిషి ఉంటాడు. తమ రోగులు ఏడ్చినప్పుడు వారి గుండెలు బరువెక్కిపోతాయి. దురదృష్టవశాత్తు ప్రాణాలు పోతే ఆ బాధను, దుఃఖాన్ని మౌనంగా భరిస్తారు. అయినప్పటికీ ఇంకొకరి ప్రాణం నిలపడానికి సిద్ధంగా ఉంటారు. వారు తమ కుటుంబానికి దూరంగా ఉన్నా, అది కుటుంబంపై వారి నిర్లక్ష్యం కాదు. ఇతరుల ప్రాణాలు నిలపడం కోసం కష్టపడాలనే తపన వారిలో ఎల్లప్పుడూ ఉంటుంది అని పేర్కొన్నారు.

# పేద రైతుల జోలికొస్తే ఊరుకోం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చిలకమర్రి రైతులు, గ్రామస్తులు**

**ఎమ్మెల్యే శంకర్, మీడియా, రెవిన్యూ యంత్రాంగం చొరవతో న్యాయం జరిగిందని వెల్లడి**

**ఇలాంటి మోసాలపై కఠిన చర్యలు**



**నందిగామ, జూలై 01(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గంలో నిరుపేద రైతులను మోసం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" హెచ్చరిక జారీ చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డి, వినోద రైతులు కలుసుకున్నారు. మోసపూరిత పద్ధతిలో తమ పేరిట ఉన్న భూములను గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి అతని తండ్రిసుభాన్ రెడ్డి మరికొందరు అక్రమ పద్ధతులతో పట్టా మార్పిడి చేయించడం తదితర వ్యవహారాల్లో మీడియా కథనాలపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత, ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి తదితరులు బాధితులకు సహకారం అందించే విధంగా పట్టా మార్పిడి విషయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో మాట్లాడి మోసానికి గురైన కొత్తపల్లి వినోద కొత్తపల్లి నరసింహారెడ్డి భూమిని తిరిగి వారికి వచ్చే విధంగా అధికారులు శ్రీకారం చుట్టడంతో సదరు రైతులు ఎమ్మెల్యేను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. వ్యవహారాలు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మెల్యే శంకర్ చర్చలు సఫలీకృతమై పేద రైతుల భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన క్రమంలో దానిని రద్దు చేయడం పట్ల చిలకమర్రి గ్రామ రైతు కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి తదితరులు గ్రామస్తుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు చేసిన మేలు జీవితంలో వారు మర్చిపోలేని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శంకర్ ఆప్యాయతగా సదరు రైతులను పలకరించి ధైర్యం చెప్పారు. ఎవరికి ఏ అన్యాయం జరగనివ్వనని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిరుపేద రైతాంగాన్ని మోసం చేస్తే సహించానని ఈ విషయంలో మోసానికి పాల్పడ్డ ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఎదుర్కొక తప్పదని పేర్కొన్నారు. చట్టం తన పని చేసుకోపోతుందని ఎవరిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# 70 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నాం

**ప్రభుత్వ భూములు కావు, పట్టా భూములే**

**సేత్వార్, కాసురా, టీ పెన్ సర్వే, నక్ష, పైసల పట్టిలు ఉన్నాయి**

**బహదూర్ గూడ లోని రైతులకు కొత్త పట్టా పాసు పుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలి**

**బహదూర్ గూడ గ్రామ రైతులు**





**రాజేంద్రనగర్,జూలై 01 (ప్రజా జ్యోతి)** 70 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నాం,ప్రభుత్వ భూములు కావు, పట్టా భూములే బహదూర్ గూడ గ్రామ రైతులు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్గుడాలో సర్వేనెంబర్ 1 నుండి 101 వరకు ఉన్న 1350 ఎకరాల భూములు అన్ని పట్టా భూములు అని గత 70 సంవత్సరాల నుండి బహదూర్ గూడ గ్రామానికి చెందిన దాదాపు 450 మంది రైతుల పట్టా పాస్ పుస్తకాలు ఉన్నాయని, వారు సాగు చేసుకుంటున్న భూమికి సేత్వార్, పైసలు పట్టి, టిఫేన్ సర్వే, కాస్రా, నక్ష, పట్టా పాస్ పుస్తకాలు కూడ ఉన్నాయి, 2002లో ప్రభుత్వమే సర్వేనెంబర్ 1 నుండి 101 వరకు ఉన్న భూములలో సర్వే చేసి ప్రతి ఒక్క రైతుకు పట్టా పాస్ పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనంతరం సర్వే రిపోర్ట్ ను పక్కకు పెట్టి ఇదంతా ప్రభుత్వ భూమి అని రైతులను ఇబ్బంది పెడుతున్నారని, మరోసారి జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో 2019లో ప్రభుత్వం సర్వే నిర్వహించి రైతులకు ఉన్న విస్తీర్ణం ఆధారంగా ప్రభుత్వానికి రిపోర్టు కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో పంపించారన్నారు. కానీ ఇప్పటివరకు ఆ రిపోర్టు బయటికి రాకపోవడం రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడం వలన బహదూర్గుడాలో ఉన్న భూమి అంతా ప్రభుత్వ భూమి అని అధికారులు చెప్పడంతో రైతులు అయోమయం పరిస్థితిలో ఉన్నారన్నారు. బహదూర్గుడలో సర్వేనెంబర్ 62 లో 11 ఎకరాల 20 గుంటలు, సర్వేనెంబర్ 28 లో 20 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని రికార్డులో కూడా ఉందన్నారు. బహదూర్ గూడ గ్రామంలో కేవలం 40 ఎకరాలు భూమి మాత్రమే ప్రభుత్వ భూమి ఉందని దీనిని కాదని గ్రామంలో ఉన్న భూమి అంతా ప్రభుత్వ భూమి అని చెప్పడం వలన 450 మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీలు అందడం లేదన్నారు. కూతుర్ల పెళ్లిలకు, పిల్లల చదువులకు భూములు భూముకోలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహదూర్ కూడా రైతులకు న్యాయం చేసి కొత్త పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# అలవాట్లే ఆరోగ్యానికి సహాయ పడతాయి




**హైదరాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి) :** లవంగం, తోమర్, షుంఠి వంటి సాంప్రదాయ ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) అంగీకార ముద్రను కలిగి ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ వంటి టూత్‌పేస్ట్‌లు ప్రకృతి శక్తి, శాస్త్రీయ మద్దతు యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని అందిస్తాయని డాక్టర్స్ డే సందర్భంగా డాబర్ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నోటి ఆరోగ్యం అంటే దంతాల గురించి మాత్రమే కాదు, గుండె ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి, మొత్తం శ్రేయస్సు ఆధారపడి ఉంటుందని అన్నారు. నేడు ఎక్కువ మంది వైద్యులు నోటిలో చాలా పెద్ద ఆరోగ్య సమస్యలు మొదట కనిపిస్తాయని చెబుతున్నారని పేర్కొన్నారు.

# రామచందర్ రావు ఎన్నిక హర్షనీయం

**చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎన్నిక హార్షనీయమని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షునిగా రామచందర్ రావు నియమించడం పార్టీని నమ్ముకున్న కిందిస్థాయి కార్యకర్తలకు సంతోషంగా ఉందన్నారు. ఆయన పార్టీకి 40 సంవత్సరాలుగా సేవలందించారని తెలిపారు. విద్యార్థి దశ నుండి జాతీయవాదం భుజానేసుకొని ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన పోరాటం గొప్పదన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ... ఉద్యమాలు చేసిన వ్యక్తని, నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పార్టీ అధినాయకత్వం రామచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వకారణం అన్నారు. నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీని రాబోయే స్థానిక ఎన్నికలో గెలిచి సత్తా చాటుతమని అలాగే రాష్ట్రంలో పార్టీని అధికారం చేపట్టెందుకు మేమంతా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ శర్వలింగం, బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, శివశంకర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ఎస్ సి మోర్చ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ఎ. అశోక్, బీజేవైఎం అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు గణేష్, మహేశ్వర్ రెడ్డి, జై సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

డా. ఆఫ్తాబ్ అహ్మద్ ( సీనియర్ కన్సల్టెంట్, జనరల్ మెడిసిన్ అపోలో హాస్పిటల్స్ )



**జూబ్లీహిల్స్,జులై1(ప్రజాజ్యోతి) :** వర్షాకాలం మనకు చల్లదనాన్ని, ప్రకృతి అందాన్ని అందిస్తుంది. అయితే ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలని డా. ఆఫ్తాబ్ అహ్మద్ ( సీనియర్ కన్సల్టెంట్, జనరల్ మెడిసిన్ అపోలో హాస్పిటల్స్ ) తెలిపారు. ఈ సందర్భంగా అయన మీడియా ముఖంగా మాట్లాడుతూ అకస్మాత్తుగా మారే వాతావరణాన్ని శరీరం తట్టు కునే పరిస్థితిలో ఉండకపోవడంతో జ్వరాల బారిన పడుతున్నారు. తలనొప్పి, వాంతులు, విరోచనాలు, గ్యాస్ట్రిక్ వంటి జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలు, మహిళలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇటువంటి విభిన్న వాతావరణంలో వైరస్ శక్తిని పుంజుకుని జనంపై దాడి చేసే అవకాశాలున్నాయన్నారు.

**ఈ సీజన్లో చురుకుగా వైరస్ :**

ఎండ, వానలు ఇలా వాతావరణంలో విభిన్న పరిస్థి తులు చోటుచేసుకోవడం వల్ల వైరస్ ప్రబలేందుకు అనుకూలంగా ఉంటుంది. తేమ వాతావరణంలో వైరస్ బలపడేందుకు అవకాశాలెక్కువ. ఒకసారి వర్షం పడి ఆగిపోతే వైరస్ ప్రభావం అంతగా ఉండదు. కానీ... ఒకే రోజు ఆగి ఆగి వర్షం పడడం వల్ల వైరస్ విజృంభించే అవకాశాలు న్నాయి. ముఖ్యంగా చల్లని వాతావరణం వైరస్ బలపడడానికి దోహద పడుతుంది.

**రోగ నిరోధక శక్తి దెబ్బ తింటోంది :**

ఒకవైపు కాలుష్యం మరోవైపు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి దెబ్బ తింటోంది. ఈ కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ను తట్టుకునే శక్తి ఉన్న వారిలో కూడా శరీరంలో శక్తి సన్నగిల్లు తోంది. వాతావరణంలో తేమ ఎక్కువ కావడంతో బ్యాక్టీరియా, వైరస్ విజృంభిస్తాయి.

**అప్రమత్తంగా లేకపోతే అనారోగ్యమే :**

ఈ వర్షాలతో గుంతల్లో నీళ్లు నిలిచి ఉండడం వల్ల దోమలు పెరుగుతాయి. ఇవి డెంగీ, మలేరియా వ్యాధిని విస్త రింపజేస్తాయి. జ్వరం వచ్చి తగ్గుతుండడం, చలి, శరీరంలో నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలతో వ్యాధి ప్రారంభమవు తుంది. దోమ కాటు నుంచి కాపాడుకోగల్గితే మలేరియా, డెంగీ వ్యాధులు దరిచేరవు. ఈ కాలంలో ఇళ్ళల్లో దోమతెరలు వాడాలి. అలాగే పరిసరాలలో చిన్నచిన్న గుంతల్లో నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇళ్ళ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో డి.డి.టి. లాంటి పౌడర్లను చల్లడం అవసరం.

**వర్షాకాలం. కాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు :**

వర్షాకాలం మనకు చల్లదనాన్ని, ప్రకృతి అందాన్ని అందిస్తుంది. అయితే ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

**వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులు**

వర్షాల వల్ల నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా లాంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతాయి. ఇవి జ్వరంతో ప్రారంభమవుతాయి %-% శరీర దురత, కళ్ళు నొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటాయి.

**నివారణ చిట్కాలు:**

దోమల నుండి రక్షణకు నెట్‌లు, రిపెల్లెంట్లు, వేపరైజర్లు వాడండి, పూర్తిగా చేతులు, కాళ్ళు కప్పుకునే దుస్తులు ధరించండి, కూలర్లు, బర్రెలు, పూల కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూడండి, నీటి స్టోరేజ్ బర్రెలను మూతపెట్టి, తరచూ శుభ్రం చేయండి.

**నీటి ద్వారా వచ్చే వ్యాధులు :**

వర్షాకాలంలో కాలుష్యమైన నీరు, ఆహారం వల్ల హెపటైటిస్ ఏ, టైఫాయిడ్, కాలరా, జీర్ణ సమస్యలు వస్తాయి. జ్వరం, వాంతులు, విరేచనాలు, పీత వంటి లక్షణాలు కనిపించవచ్చు.

**నివారణ చిట్కాలు:**

తినే ముందు, వండే ముందు చేతులు కడుక్కోవాలి, పండ్లు, కూరగాయలను బాగా కడగాలి, బాటిల్డ్ లేదా ఉడికించిన నీటిని మాత్రమే త్రాగాలి, రోడ్డుపక్క ఫుడ్ స్టాళ్ల వద్ద తినకుండా ఉండాలి. హెపటైటిస్ ఏ , టైఫాయిడ్ టీకాలు వేయించుకోవాలి

**గాలిలో వచ్చే ఇన్ఫెక్షన్లు :**

వర్షకాలంలో తేమ ఎక్కువగా ఉండటంతో జలుబు, వైరల్ ఫీవర్, అస్థమా, సైనసైటిస్ సమస్యలు ఎక్కువవుతాయి. కోవిడ్19 కూడా ఇంకా కొన్ని చోట్ల కనిపిస్తోంది. సాధారణంగా తేలికపాటి లక్షణాలతోనే ఉంటుంది, కానీ వృద్ధులు, పిల్లల్లో ఇది తీవ్రంగా ఉండొచ్చు.

**నివారణ చిట్కాలు:**

గదులను పొడి మరియు గాలి వచ్చేలా ఉంచండి, పోషకాహారం తీసుకోవాలి, సరిగా విశ్రాంతి తీసుకోవాలి, ఫ్లూ టీకా తీసుకోవాలని డాక్టర్ సూచించినట్లైతే వేయించుకోవాలి. జ్వరం, దగ్గ ఉన్నవారికి దూరంగా ఉండండి, జ్వరం లేదా ఇతర లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా సంబంధిత వైద్యులను వెంటనే సంప్రదించాలి.

**రెండు రోజులకంటే ఎక్కువగా జ్వరం ఉంటే :**

అధిక వాంతులు, నీరసం, విరేచనాలలో లేదా మూత్రంలో రక్తం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల నొప్పి (డెంగ్యూ ఉన్న ప్రాంతాల్లో అయితే జాగ్రత్త) , శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఛాతీలో నొప్పి ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి అని అన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అభినందన సభ గ్రాండ్ సక్సెస్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 1 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు కు హార్దిక శు భాకాంక్షలు తెలియజేస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్లో అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి పార్టీ అతిరథ మహారథులు, నాయకులు నూతన రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో బిజెపి పార్టీ



నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేద కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు గా నియమితులైన ఎన్. రామచందర్ రావు అభినందన సభ విజయవంతానికి కృషిచేసిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ. రమేష్, చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ మల్లారెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నారాయణ యాదవ్,నోముల కార్తీక్, శ్రీశైలం,బాల్ రెడ్డి, అజయ్,శివ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో బిజెపి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.